## క్లుప్తంగా

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



బోధన్: సాలూర మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో ఇటీవల పోతుగంటి వీరయ్య ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ పేలిపోయి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో సురేష్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ బాధిత కుటుంబానికి స్థానిక జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పూర్వ విద్యార్థులు(2004–05) ఆర్థిక సహాయం అందించారు. సురేష్ కుటుంబానికి రూ.5 వేలు, వీరయ్య కుటుంబానికి రూ.3 వేలు నగదు అందించారు.

**పేద విద్యార్థులకు..**

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం హరిత కుమార్తె పూజ పాఠశాలలోని పేద విద్యార్థుల అవసరాల కోసం గురువారం రూ.20 వేలను అందజేశారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన పూజ తన జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. హెచ్ఎం హరిత, ఆదర్శ రైతు నలిమెల చిన్నా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గల్ఫ్ బాధితుడికి..**



వేల్పూర్: వేల్పూర్ మండల కేంద్రంలో ఎరుకల ఎల్లయ్య అనే గల్ఫ్ బాధితునికి స్థానిక చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లయ్య జీవనోపాధి కోసం గల్ఫ్ వెళ్లి పనిచేస్తున్న చోట కాలు జారి కింద పడగా వెన్నుపూసకు బలమైన గాయమైంది. చికిత్స కోసం సుమారు రూ.23 లక్షలు ఖర్చయినా ఆరోగ్యం బాగు కాలేదు. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థికంగా తోడ్పాటునందించడానికి తమ వంతు సహాయం చేశామని వారు తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

### ఉచితంగా కంటి అద్దాల పంపిణీ

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్, తేళ్ల రవి కుమార్ యువసేన ఆధ్వర్యంలో గురువారం 22 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీడీ కార్మికా యూనియన్ నాయకులు శకుంతల, కళావతి, లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు పటేల్, కోశాధికారి కప్ప సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు..

వేల్పూర్: జాన్కంపేట్‌లో ఆరుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను బీఆర్ఎస్ నాయకులు గురువారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సొడ రమేష్, కె.శ్రీనివాస్‌రెడ్డి, జూలయోసేపు, తలారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్ కాపీ అందజేత

ఆర్మూర్‌టౌన్: ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్, కమిషనర్ రాజు అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి ప్రొసీడింగ్ కాపీ అందజేశారు. ఈ సందర్భంగా మామిడిపల్లికి చెందిన బి.సాయిరెడ్డికి మొట్టమొదటి ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ కాపీని అందజేశారు. కౌన్సిలర్ ఆకుల రాము, టీపీవో ఆంజనేయులు ఉన్నారు.

### ఆర్టీసీ ఉత్తమ డిపో మేనేజర్‌కు సన్మానం



కమ్మర్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర ఉత్తమ బస్ డిపో మేనేజర్ అవార్డు పొందిన కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామ వాస్తవ్యులు నల్ల సాయన్నను అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. గురువారం కమ్మర్‌పల్లి రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయన్నను ఏవైఎస్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### కొవ్వొత్తులతో నిరసన



బోధన్: కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా బుధవారం రాత్రి పట్టణ కేంద్రంలో ఐఎఫ్‌టీయూ, పీవోడబ్ల్యూ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ నాయకుడు దాల్‌మల్క్ పోశెట్టి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు లక్ష్మి, రాజమణి, సుశీల, సత్యమణి పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం

సాక్షి నెట్‌వర్క్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం, బాల్‌గంగాధర్ తిలక్‌లు ఉపాధ్యాయ వృత్తిలో జాతికి మరుపురాని జ్ఞాపకాలు అందించారని, వారి స్ఫూర్తితో ఉపాధ్యాయులు పని చేయాలని సూచించారు.



ఆర్మూర్‌లో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో రాజ గంగారాం



నందిపేటలో రిటైర్డు ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



ఆర్మూర్‌టౌన్: సర్వేపల్లి రాధాకృష్ణన్‌పై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు



బోధన్‌టౌన్: ఉషోదయ కాలేజీలో అధ్యాపకులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ శక్కర్‌నగర్ ప్రతినిధులు



ముప్కాల్ మండల కేంద్రంలో.. బీజేపీ నాయకులు



బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



బాల్కొండలో ఎంఈవోకు సన్మానం



పోతంగల్‌లో..



దూపల్లిలో సన్మానిస్తున్న వీడీసీ సభ్యులు



వేల్పూర్‌లో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



మాణిక్‌భండార్ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న డీఈవో



డొంకేశ్వర్‌లో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి




మాట్లాడుతున్న అదనపు డీసీపీ బస్వారెడ్డి

ఆర్మూర్‌టౌన్: వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని అదనపు డీసీపీ బస్వారెడ్డి సూచించారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్‌ల్లో డివిజన్ స్థాయి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనవసరమైన వదంతులను నమ్మొద్దన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు తమ మండపాల వివరాలను ఇవ్వాలని సూచించారు. అనంతరం ఆర్డీవో రాజాగౌడ్ మాట్లాడుతూ.. మండపాలకు ప్రభుత్వం ఉచిత కరెంటు సరఫరా చేస్తుందని, దానికి ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌మున్ను, ఎస్‌హెచ్‌వో రవికుమార్, శ్రీధర్‌రెడ్డి, ట్రాన్స్‌కో డీఈ హరిచంద్, ఏడీ శ్రీధర్, వివిధ మండలాల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు, ఎస్సైలు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## గురువుల సేవలు వెలకట్టలేనివి



బోధన్: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు గురువులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని బోధన్ కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతిను పురస్కరించుకుని గురువారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడారు. పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు.అసిస్టెంట్ మేనేజర్ నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పంటల పరిశీలన

రెంజల్(బోధన్): కందకుర్తి, బోర్గాంలలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో కలిసి స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుధవారం పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో మాట్లాడి సమస్యను వివరించడంతో ఎస్సారెస్పీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుని నీటిని దిగువకు వదలడంతో గోదావరి వరద నీటిలో మునిగిన పంటల నుంచి నీరు వెళ్లినట్లు వివరించారు. పంట నష్టం వివరాలను రూపొందిస్తున్నట్లు బోధన్ ఏడీఏ అబ్దుల్ హైమద్, వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రావణ్‌లు పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, నాయకులు గయాస్, ఖలీంబేగ్, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలి



మాట్లాడుతున్న రూరల్ సీఐ నరేష్

బోధన్‌రూరల్: గణేష్ మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామపెద్దలు, మండపాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని బోధన్ రూరల్ సీఐ నరేష్, ఎస్సై మచ్చేందర్ రెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సాలూర, బోధన్ మండలాల పరిధిలోని మండపాల నిర్వాహకులు, మత పెద్దలతో గణేష్ ఉత్సవాలపై శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సై మాట్లాడారు. గణేష్ మండపాల వద్ద పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

**బోధన్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో..**

బోధన్‌టౌన్(బోధన్) : బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటనారాయణ శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. వినాయక చవితి, మిలాద–ఉన్–నబి పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. మత పెద్దలు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## గోదావరికి తగ్గిన వరద



పైకి తేలిన నదిలోని పురాతన శివాలయం

రెంజల్(బోధన్): వరద నీటితో నిన్నటి వరకు ఉధృతంగా ప్రవహించిన గోదావరి తగ్గు ముఖం పట్టింది. బుధవారం సాయంత్రం నుంచి నదిలో ప్రవాహం కొద్ది కొద్దిగా తగ్గుతున్నట్లు పరివాహక గ్రామాల ప్రజలు, అధికారులు పేర్కొన్నారు. గురువారం కందకుర్తి పుష్కరక్షేత్రం వద్ద గోదావరి నదిలోని పురాతన శివాలయం పైకి తేలింది. మూడు రోజులుగా వరదలతో మహారాష్ట్రకు రాకపోకలను నిలిపివేసిన అధికారులు గురువారం నుంచి తిరిగి ప్రారంభించారు.

## సమాచారం..

**స్పాట్ అడ్మిషన్లు**

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పిప్రిరోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు తెలిపారు. ఈనెల 6లోపు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. గురుకుల విద్యాలయం సంస్థ రిజర్వేషన్ నిబంధన, మెరిట్ ప్రకారం అర్హులైన వారికి సీటు కేటాయిస్తామన్నారు.

## మరమ్మతుల కోసం అంచనాలు రూపొందించండి

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



ధ్వంసమైన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కమ్మర్‌పల్లి: భారీ వర్షాలతో ధ్వంసమైన రహదారులు, కల్వర్టుల పునరుద్ధరణ పనుల కోసం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కమ్మర్‌పల్లి మండలంలో దెబ్బతిన్న రహదారులను గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రేగుంట దేవేందర్, నాయకులు చిన్నారెడ్డి, ఇంద్రాల రాజు, పేరం లింబాద్రి ఉన్నారు.

**నష్టం వివరాలు ప్రభుత్వానికి నివేదించాలి**

బాల్కొండ: వర్షాల వల్ల బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశించారు. గురువారం బాల్కొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో ఆర్డీవో రాజాగౌడ్, ఏడీఏ శ్రీనివాస్, ఇరిగేషన్ డీఈఈ సురేశ్, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

**వేల్పూర్‌లో తెగిపోయిన రోడ్డు పరిశీలన**

వేల్పూర్: వేల్పూర్, రామన్నపేట్ గ్రామాల మధ్య భారీ వర్షానికి తెగిపోయిన రోడ్డును ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. వెంటనే రాకపోకలు పునరుద్ధరించడానికి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని, శాశ్వత పరిష్కారం కోసం అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు.

## పర్యావరణహిత మట్టి గణపతులు

- తొమ్మిదేళ్లుగా తయారు చేస్తున్న ఉమ్మెడ గ్రామస్తుడు బుచ్చ శ్రీధర్
- ఆదర్శంగా నిలుస్తున్న వైనం



ఉమ్మెడలో ప్రతిష్ఠించడానికి సిద్ధంగా ఉన్న మట్టి గణపతి

నందిపేట్(ఆర్మూర్): పర్యావరణ పరిరక్షణలో తనవంతు బాధ్యతగా ఓ యువకుడు గ్రామంలో ప్రతిష్ఠించడానికి తొమ్మిది అడుగుల మట్టి గణపతిని తయారు చేశారు. అంతేకాకుండా 100 మట్టి గణపతులను తయారు చేసి గ్రామంలోని ఇంటింటికి పంపిణీ చేసి పర్యావరణ హితం కోసం ప్రజలను చైతన్య పరుస్తున్నాడు. నందిపేట మండలంలోని ఉమ్మెడకు చెందిన బుచ్చ శ్రీధర్ అనే యువకుడు బజరంగీ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతిష్ఠించే వినాయకుని కోసం 9 సంవత్సరాలుగా మట్టి గణపతిని స్వయంగా తయారు చేసి ఇస్తున్నాడు. ఈ గణపతుల తయారీ కోసం రెండు నెలలు సమయాన్ని కేటాయిస్తున్నాడు.

**మట్టి గణపతులే వాడాలి**



ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన గణపతి విగ్రహాలు వాడడం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతుందనే ఉద్దేశంతో తొమ్మిదేళ్లుగా మట్టి గణపతులను తయారు చేస్తున్నాను. ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని మట్టి గణపతులను వాడాలి.

–బుచ్చ శ్రీధర్, ఉమ్మెడ, నందిపేట

## మట్టి గణపతితో మండలి ప్రారంభం



డొంకేశ్వర్(ఆర్మూర్): తొలిసారిగా ఏర్పాటైన గణేష్ మండలిని మట్టి గణపతితోనే ప్రారంభించాలని డొంకేశ్వర్ మండల కేంద్రానికి చెందిన ఇన్ఫినిటీ యూత్ సంకల్పించింది. 25మంది సభ్యుల ఏకాభిప్రాయంతో మట్టితో తయారు చేసిన వినాయకుడిని కొనుగోలు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలన్న సందేశాన్ని అందరికీ పంచుతున్నారు. మండల కేంద్రంలో తొలిసారిగా మట్టి గణపతిని నెలకొల్పుతున్న యువతను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహించాలి



మాట్లాడుతున్న గోదావరి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పీవోడబ్ల్యూ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా చనిపోయిన కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇల్లు కూలిపోయిన వారికి రూ.5 లక్షలు, పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేతలు సత్య, లక్ష్మీ, పద్మ, మమత, సునీత పాల్గొన్నారు.

## వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 – | సరిపోదా శనివారం (తెలుగు) - 10.25, 2.00, 5.35, చిన్న కథ కాదు (తెలుగు) - 9.10 |
| స్క్రీన్-2 – | ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (తెలుగు)- 11.00, 2.45, 6.30, 10.15 |
| స్క్రీన్-3 – | చిన్న కథ కాదు - 12.00, 3.05, 6.10, ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ - 9.15 |
| స్క్రీన్-4 – | సరిపోదా శనివారం- 11.30, 3.05, 6.40, 10.15 |

**ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపషియన్) నిజామాబాద్**

| | |
|---|---|
| స్క్రీన్-1 | సరిపోదా శనివారం(తెలుగు) -10.10, 1.15, 4.20,7.30, 10.40 |
| స్క్రీన్-2 | గబ్బర్‌సింగ్(తెలుగు)-10.30,1.30 4.30,7.30,10.30 |
| స్క్రీన్-3 | తంగలాన్(తెలుగు)-11.50 సరిపోతు శనివారం(తెలుగు)-3.10 6.45,10.20 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | స్త్రీ-2(హిందీ)-12.15,3.30,6.45 గబ్బర్‌సింగ్(తెలుగు)-10.20 |
| స్క్రీన్-2 | స్త్రీ-2(హిందీ)-12.00,3.15,6.30, 9.45 |
| స్క్రీన్-3 | కాలం రాసిన కథలు(తెలుగు)-10.05 కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.10 నేను కీర్తన(తెలుగు)-4.25 ఆయ్(తెలుగు)-7.40 స్త్రీ-2(హిందీ)-10.45 |
| స్క్రీన్-4 | సీతారాం సిత్రాలు(తెలుగు)-9.40 సరిపోదా శనివారం(తెలుగు)-12.30 తంగలాన్(తెలుగు)-4.05 డిమోంటీకాలనీ-2(తెలుగు)-7.25,10.35 |
| లలితామహల్ | సరిపోదా శనివారం(తెలుగు) |
| దేవి | తంగలాన్(తెలుగు)-11.00,2.15,6.00 గబ్బర్‌సింగ్(తెలుగు)- 9.15 (రాత్రి) |
| నటరాజ్ | గబ్బర్‌సింగ్(తెలుగు) |
| విజయ్ | గబ్బర్‌సింగ్(తెలుగు)-11.00, 2.15, 6.00 -మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.00 |

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 160 |
| | | లైవ్ | 100 |
| స్కిన్‌లెస్ | 200 | మటన్ | 800 |

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 74,400 | వెండి (కిలో) | 90,200 |
| 22 క్యారెట్స్ | 68,635 | | |

– నిజామాబాద్ బిజినెస్

## సంక్షిప్తం

**బాధిత కుటుంబానికి చేయూత**

వర్ని: శంకోరా గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను గురువారం బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులను అందచేశారు. చాకలి సాయిలు, మోచి గణేష్, నస్రుల్లాబాద్ సాయి, తదితరులున్నారు.

**బోధన్‌లో ఉచిత వైద్య శిబిరం**

బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో గురువారం హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. శిబిరం ప్రారంభానికి ముందుగా హోమియో వైద్య పితామహులు డాక్టర్. సామ్యూల్ హన్నెమాన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హోమియో వైద్యులు వెంకటేష్, ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ సుమన్, హోమియో వైద్యులు నీలిమ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**రికవరీ ఫోన్ అప్పగింత**

నవీపేట: నాళేశ్వర్ గ్రామానికి చెందిన సాయికుమార్‌కు చెందిన ఒప్పో ఫోన్‌ను ఎస్సై వినయ్ రికవరీ చేసి గురువారం ఆయనకు అప్పగించారు. జులై 27న సాయి కుమార్ నాళేశ్వర్ నుంచి తుంగినికి బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యంలో రూ.18 వేల విలువైన ఫోన్ పడిపోయింది. ఈ ఫోన్ తల్వేద గ్రామానికి చెందిన ఒకరికి దొరికింది. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ ఆచూకీని గుర్తించి రికవరీ చేశారు.

**క్రీడా దుస్తుల వితరణ**

కమ్మర్‌పల్లి: కోనసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక అమ్మఒడి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు, సామాగ్రిని వితరణ చేశారు. రూ. 10 వేలు విలువ చేసే క్రీడా దుస్తులతో పాటు నెట్ బాల్, నెట్ పోల్, బాల్స్ అందజేశారు. సంస్థ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, హెచ్ఎం మధుపాల్, వీడీసీ అధ్యక్షుడు కంది సాయన్న పాల్గొన్నారు.

**వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి**

పెర్కిట్(ఆర్మూర్): వైద్య సేవలు అందించడానికి సిబ్బంది అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ సూచించారు. ఆలూర్ మండలం దేగాం పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం డీఎంఅండ్‌హెచ్‌వోను సన్మానించారు. బాల్కొండ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**ఆర్థిక సాయం**

మాక్లూర్: మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీకాంతచారి కుటుంబాన్ని గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీకాంతచారి ఆగస్టు 4న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

**పరామర్శ**



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లికి చెందిన సుంకెట రవి, కోనాసముందర్‌లో బీఆర్ఎస్ నేత యమున ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్వామి, రాజు, హరీష్ ఉన్నారు.